విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జనవరి 2023

20న జిల్లాకు గవర్నర్ రాక

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్

ఈ నెల 20న పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎస్పి రఘువీర్ రెడ్డిలు పరిశీలించారు. సివిల్ వర్క్స్,అప్రోచ్ రోడ్లు, భూమి చదును, షామియానా, భద్రత ఏర్పాట్లు, వాటికి సంబందిచి ఎంతమంది పోలీస్ అధికారులు, సిబ్బంది అవసరమనే విషయాలను పరిశీలించి, నెరవాడ గ్రామంలోని సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ట్రైబల్ స్కూల్ లో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పిలు ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నెరవాడ గ్రామంలో స్థానిక గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతచర్యలు తీసుకోవాలని, సభ ప్రాంగణంలో, చుట్టుప్రక్కల బారికేడ్లు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటలు జరుగకుండా గట్టి భద్రత ఏర్పాట్లు చేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్, పాణ్యం సిఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ సుధాకర్ రెడ్డితో పాటు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

నంది పల్లె రైతులను ఆదుకోండి

▶ఒకరికి న్యాయం...మరొకరికి అన్యాయం

▶శిల్పా వింత పోకడ

విశాలాంధ్ర-మహానంది : నంది పల్లె గ్రామంకు సంబంధించిన తెలుగుగంగ ప్రధాన కాలువ 11వ బ్లాక్ కాలువను సీపీఐ మండల కార్యదర్శి వీరప్ప సందర్శించడం జరిగింది. 11వ బ్లాక్ నుండి అక్రమంగా తమ్మడపల్లే చెరువుకు నీటిని తరలిస్తున్నారు.గత సంవత్సరం కూడా ఇదే సమస్య ఏర్పడింది. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కూడా తమడ పల్లి గ్రామానికి సంబంధించిన చెరువుకు హక్కులు లేకున్నా వాటికి హక్కులు కల్పించడం తో... నందిపల్లి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. 11వ బ్లాకు ముందర ఇసుక పేరుకుపోవడం వలన వెయ్యి కుసేకుల నీరు వదలడం వలన 11వ బ్లాక్ కాలువ కొద్దిస్థాయి నీరు మాత్రమే ప్రవహిస్తుంది.ఈ కొద్దిపాటి నీరు కూడా తమడపల్లి చెరువుకు పోతున్నాయి. నందిపల్లి రైతులకు మాత్రం ఒక ఎకరా భూమి కూడా పారలేదు. కావున తక్షణమే ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ స్పందించి 2000 క్యూసెక్కుల నీటిని వదలాలని డిమాండ్ చేశారు. గ్రామ రైతులు పాల్గొన్నారు.

పతంగులు ఎగురవేసేటప్పుడు తస్మాత్ జాగ్రత్త

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సంక్రాంతి పండుగ సెలవుల దృష్ట్యా పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలని విద్యుత్ శాఖ ఏఈ కంబగిరి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగురవేసేటప్పుడు విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు ఈ గాలిపటాలు చిక్కుకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. మైదానాలలో, నిర్జన ప్రదేశాలలో పతంగులను ఎగురవేసుకోవాలని అన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో పెద్దవారు కూడా వారితో పాటు తప్పనిసరిగా ఉండాలని ఏఈ కంబగిరి సూచించారు.

సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-డోన్ : సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని యశోద హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ యశోద

అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏ పి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్.సుగుణమ్మ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయం ముందు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో అనేకమంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశోద హాస్పిటల్ డాక్టర్ యశోద, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు డాక్టర్ యశోద మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులు పండించినటువంటి పంట ఇంటికి చేరడం పాడిపంటల తో ఎంతో సంతోషంగా జరుపుకునే ఏకైక పండగ సంక్రాంతి పండగ అన్నారు. ఈ పండగ పర్వదినాన మహిళలు ఎంతోమంది ముగ్గుల పోటీల్లో వారి నైపుణ్యాన్ని చాటి చెప్పారని వారన్నారు.జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ పండుగ వేదిక కావాలని వారన్నారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, పాల్గొన్న వారికి ప్రోత్సాహకా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి సుంకయ్య, కే రాధాకృష్ణ, సిపిఐ మండల పట్టణ కార్యదర్శి ఎస్. పులి శేఖర్, బి నారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్, ఏఐవైఎఫ్ మండలానికి కార్యదర్శి విజయ్, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య,అబ్బాస్,నాయకులు చిన్న రంగన్న, నారాయణ,గోపాల్,సంజప్ప,మహిళాసమైక్య అధ్యక్షురాలు హసీనా, అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

సింగోటం జాతరకు బోటు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర - పగిద్యాల : తెలంగాణ రాష్ట్రంలోని కొల్లాపూర్ నియోజక వర్గం

మండల పరిధిలోని సింగోటం గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి జాతరకు వెళ్లేందుకు భక్తులకు కనీస సౌకర్యాలు మరియు బోటు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి , శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు బండి రవణమ్మ తెలిపారు. శనివారం మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలోని ఆమె స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రాష్ట్రాల మధ్య తలెత్తిన బోటు వివాదాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ,సింగోటం జాతరకు వెళ్ళడానికి భక్తులకు కనీసం బోటు సౌకర్యం కల్పించకపోవడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి బోటు ప్రయాణ మరియు కృష్ణా నది వద్ద భక్తులకు కనీసం సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం నాయకులు బండి జయరాజు పాల్గొన్నారు.

ఇసుక దొరకక ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు గ్రామం నందు గల బిల్డింగులు కట్టే తాపీ మేస్త్రి. ఇంటి యజమానులు ఇసుక లేక పనులు చేయలేకపోతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలిల్ ఖాన్ అన్నారు. కొందరు వేరే జిల్లాల నుంచి వచ్చే ఇసుకను తెచ్చుకొనివ్వడం లేదని, ఇదే జిల్లా ఇసుక వాడాలని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు.ప్రజలకు, తాపీ మేస్త్రీలకు, రాష్ట్ర నలుమూలల నుంచి వాళ్లకు నచ్చిన ఇసుక తెచ్చుకోవడానికి పై స్థాయి అధికారులు చొరవ చూపాలని,లారీలకు,టిప్పర్లకుఅనుమతి ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. స్టేట్ మైనార్టీ సెల్ హిదాయత్ అలీఖాన్,టిడిపి నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధి కోసం ప్రత్యేక బిసి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సల్లా నాగరాజు యాదవ్ కోరారు. శనివారం స్థానిక బిసిసంక్షేమ సంఘ కార్యాలయంలో 2023 సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిసి లకు రాష్ట్రంలో దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్నారు. బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మండల బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు దూదేకుల మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, బాల దస్తగిరి, పీరయ్య, కార్యదర్శులు సురేష్, సాగర్, వీర మహేంద్ర ఆచారి, దూదేకుల హుస్సేన్, మంగలి లింగమయ్య పాల్గొన్నారు.

రక్తదాతకు సత్కారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :పట్టణానికి చెందిన వాసవి సంఘం అధ్యక్షులు, వికలాంగుల సేవా సమితి నాయకులు గుండా రవికుమార్ 48 సార్లు రక్తదానం చేశారు. వివేకానందుని జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి వివేకానంద విశ్వ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివప్రసాద్ రక్తదాత గుండా రవికుమార్‌కు షీల్డ్ అందజేసి సత్కరించారు.ప్రముఖ న్యాయవాది నీలకంతేశ్వరం,త్రినేత్ర మోహన్‌రెడ్డి,బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ చిరంజీవి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభం

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో

సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ఏపీ షాప్ చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులతో పరిచయం చేసుకోవడం జరిగింది. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. నందికొట్కూరు జడ్పీటీసి కలి మునిసా, మండల ఉపాధ్యక్షురాలు, గ్రామ వైసీపీ నాయకులు రవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి,పి.నాగిరెడ్డి మిడుతూరు మండల వైసీపీ కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భోగి మంటల్లో చీకటి జీవో దగ్ధం

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నెంబర్ వన్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో సిపిఐ సర్కిల్ నందు భోగిమంటల్లో జీవో నెంబర్ కాపీలను వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులిశేకర్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి.ఎన్.రంగ నాయుడు, ఏఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జనవరి రెండో తేదీన ప్రజా ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంఘాలు గొంతు నొక్కాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడకుండగా సభలు సమావేశాలు నిర్వహించకుండా, ర్యాలీ నిర్వహించకుండా నిర్బంధం చేయాలని దురుద్దేశంతో చీకటి జీవో నెంబర్ వన్ తీసుకురావడం దుర్మార్గమైన చర్య వారు అన్నారు. దుర్మార్గమైన చర్య కాబట్టే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కే. రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించి ఈనెల 23 వరకు హైకోర్టులో ఆ జీవోను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇలాంటి జీ వో వలన ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని ఇలాంటివైన ప్రజలు తిరుగుబాటు చేస్తారని గతంలో హిట్లర్ కాలగర్భంలో కలిసిపోయారని అందుకు జగన్మోహన్ రెడ్డి కూడా సిద్ధంగా ఉండాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మూటారాముడు, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు సుగుణమ్మ, పోరాట సమితి నాయకులు ప్రభాకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి నారాయణ, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఓబులాపురం నారాయణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో శనివారం బోగీ మంటల్లో జీవో-1 కాపీలను సీపీఐ ఇతర వామపక్ష పార్టీల నేతలు దగ్ధం చేశారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో-1 కి సంబంధించిన కాపీలను నంద్యాల పట్టణం గాంధీచౌక్ నందు సీపీఐ, సిపిఎం, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు, ముస్లిం సంఘాల నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతలు బోగీ మంటల్లో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ సీపీఐ ఎంఎల్ న్యూ డేమోక్రసి జిల్లా కార్యదర్శి నరసింహులు, సీపీఎం నంద్యాల పట్టణ కార్యదర్శి నరసింహ, మండల కార్యదర్శి గౌస్,ఎఐవైఎఫ్,ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడు, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, సీపీఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఎఐటియుసి కార్యదర్శి డి.శ్రీనివాసులు, పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రఫీ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లి : బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి స్వగృహం నందు భోగి వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భోగి మంటలలో జగన్ బొమ్మ తో పాటు,అతను తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవో నెంబర్ 1 పత్రాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ అత్తర్ కలం, వెల్కమ్ అల్తాఫ్, రాయలసీమ సలాం ,కృష్ణ నాయక్, హరినాథ్ రెడ్డి, ఖాదర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: రాష్ట్రంలో సైకో జగన్ పాలన చీకట్లు తొలగి సైకిల్ వెలుగు నింపే తెలుగుదేశం పార్టీ పాలన రావాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు కంక్షించారు. శనివారం భోగి పండుగ సంధర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నియంత నిరంకుశ పాలన సాగిస్తున్న సైకో జగన్ మోహన్ రెడ్డి పాలన లో ప్రతిపక్షాల గొంతు నొక్కేలా విడుదల చేసిన జీవోల ప్రతులు, తెదేపా శ్రేణుల పై అక్రమంగా నమోదు చేసిన కేసుల ఎఫ్.ఐ.ఆర్ కాపీ లను భోగి మంటల్లో వేసి తెలుగు దేశం పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, టిడిపి నాయకులు నాఘుర్ ఖాన్, రామూర్తి,సుబ్బా రాజు,పస్పిల్ మున్నా, మురళి,సోమ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లి : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాత్రికి రాత్రి జీవో నెంబర్ ఒకటిని తీసుకురావటం చాలా దారుణం నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగ్ రాముడు పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండ కట్టుటకు ప్రతిపక్షాలకు కమ్యూనిస్టు పార్టీలకు ర్యాలీలు రోడ్ సోలు అవకాశం లేకుండా వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకొని రావడం జరిగిందని విమర్శించారు. వెంటనే జీవోను ఉపసంహరించుకోకపోతే ప్రజా సంఘాల ద్వారా కమ్యూనిస్ట్ పార్టీ ద్వారా ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సబ్ ప్లాన్ పొడిగించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తిరగబడే విధంగా ఎస్సీ ఎస్టీల అందరు కలిసికట్టుగా ఏకమవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు యనముల రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరానగర్ సమీపంలో ప్రముఖ న్యాయవాది కార్యదర్శి రవికుమార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఆక్ట్ 2013లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అయ్యిందని గుర్తు చేశారు. 2023 జనవరికి ముగియనుంది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సగినాల సురేష్ సమతా సైనిక్ దళ్ నందికొట్కూరు అధ్యక్షులు, తలారి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి కల్లుబండి

నాగరాజు, సమతా సైనిక్ దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాల మహానాదు నాయకులు అబ్రహం, మాల మహానాదు జిల్లా కార్యదర్శి కలుబండి అంకన్న, పాల్గొన్నారు.

పంట కాపాడుకునేందుకు వినూత్న ప్రయోగం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : మండలంలో రైతులు సాగుచేసిన జొన్న పంట

కంకి దశలో ఉంది. పంటను కాపాడుకునేందుకు రైతులు వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. పంట దిగుబడులు తగ్గకుండా కంకులపై పక్షులు వాలకుండా ఉండేందుకు నాలుగు వైపులా రంగుల స్టిక్కర్లు కట్టారు. స్టిక్కర్లపై సూర్య రశ్మి పడుతుండడంతో మెరుస్తూ ఉన్నాయి. దీంతో కాస్త పక్షులు పంటపై వాలడం లేదు. ఇలా చేయడం ద్వారా దిగుబడులపై పక్షుల ప్రభావం తక్కువగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.

బాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర-వెలుగోడు :పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించాల్సిన బాల్ బాడ్మింటన్ పోటీలను 15 తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు జెడ్పిటిసి తనయుడు షంశీర్ ఆలీ తెలిపారు. స్థానిక జెడ్పి హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి పండుగ రోజు ఆదివారం క్రీడా పోటీలను ఉదయం 9 గంటలకు ప్రారంబిస్తామని అన్నారు. నంద్యాల, కర్నూల్ జిల్లా లోని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులుదాతల సహకారంతో అందజేస్తామన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలి

విశాలాంధ-చాగలమర్రి : మన రాష్ట్రానికి పట్టిన ధరిద్రం పోయి మంచి

సుపరిపాలన అందించే చంద్రబాబు మళ్లీ రావాలని తెదేపా నంద్యాల పార్లమెంటరీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టీఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు తెలియజేశారు.పట్టణంలోని ముత్యాల పాడు బస్టాండు ఆవరణలో తెదేపా ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రతులను మంటల్లో వేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, మైనార్టి నాయకులు కొలిమి ఉసేన్ వలి, కొలిమిషరీఫ్,నాయకులుఓబులేసు,నరసింహారెడ్డి,వీరం రెడ్డి భాస్కరెడ్డి,బషీర్, నాగూర్,నాగశేషు,అబ్దుల్లా,లాలయ్య,సంజీవరెడ్డి, వెంకటయ్య,ఖాజా,మదార్‌వలి,టైలర్ ఖాధర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిసి రాజారెడ్డి జన్మదినం

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ మాజీ సర్పంచ్,అరుణభారతి సాహితీ

సంస్థ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ సోదరుడు బిసి రాజారెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు బిసి రాజారెడ్డి కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు సాలువ పూల మాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గ్రామోత్సవం

విశాలాంధ్ర-శ్రీశైలం: ప్రముఖ శైవక్షేత్రంగా విరోజల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయము స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంకాల పూజలు అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవమూర్తులను రావణ వాహనంపై వేంచింప చేయించి నూతన వస్త్రాలతో పలు రకాల పూలతో అలంకరించి అలంకరణ పూజలను అర్చక స్వాములు వేదమంత్రోత్సవములతో పూర్తి చేశారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ డప్పు వాయిద్యాల నడుమ కళాకారులు విన్యాసాలు చేస్తుండగా విద్యుత్ దీప కాంతులతో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం శ్రీశైలం పురవీధుల్లో విహరించింది ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అర్చక వేద పండితులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ లవన్న అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర-శ్రీశైలం: ప్రముఖ సేవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీశైలంలోని

భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శనివారం ఉదయందర్శించుకుని సేవించుకున్నారు వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు అనంతరం అమ్మవారికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారి ఆశీర్వచనం మండపంలో ఆలయ అర్చక వేద పండితులు ఎమ్మెల్యేని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.

ఆలయ ఆవరణంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాళికామాత ఆలయ ఆవరణలో సంక్రాంతి

పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగోలి లను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సంతోషాలతో ప్రతి ఒక్క కుటుంబం జరుపుకునే పెద్ద పండుగ అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి పర్వదినాల విశిష్టతను తెలియజేశారు. సంస్కృతి సంప్రదాయంలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్న, భారతీ విద్యామందిరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ప్రమీలలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గెలిచిన వారికి వెండి కుంకుమ భరణిలను, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్‌ఆచారి, ప్రధాన కార్యదర్శి చిన్నపుల్లయ్య ఆచారి, కోశాధికారి మోహనాచారి, గౌరవ అధ్యక్షుడు బాణాలగోపాల చారి,కమిటీ సభ్యులు కృష్ణమాచారి, బాల ఆంజనేయులు ఆచారి,సురేష్‌ఆచారి,బాణాల పుల్లయ్యచారి పాల్గొన్నారు.

భక్తుల తాకిడి

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండలం పరిధిలోని ఆర్.ఎస్.రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానము నకు శనివారం స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో హాజరై, దర్శించుకున్నారు. తద్వారా సేవా టికెట్లు, లడ్డు ప్రసాదము, కేశఖండనం టికెట్లు, రూము బాడుగలు మొదలగు వాటి ద్వారా రూ. 1,86,096/-దేవస్థానమునకు ఆదాయం సమకూరినదని,ఇందులో నంద్యాల పట్టణానికి చెందిన కీర్తిశేషులు డి.కృష్ణమూర్తి, రమణమ్మల కుమార్తె డి.శ్వేత స్వామివారి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం 40 వేల రూపాయలు నగదు మరియు హైదరాబాద్ పట్టణం మదీనాగూడకు చెందిన ఎం.తిరుపతయ్య కుమారుడు ఎం.శ్రీహర్ష స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం 25 వేల రూపాయలు చెక్కు ద్వారా చెల్లించారు.శ్రీ స్వామివారి దర్శనార్థం దేవస్థానమునకు వచ్చు భక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించి రావాలని,కోవిడ్ 19 సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు భక్తులకు సూచించారు.

అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన
నిత్యాన్నదాన సత్రం
Regd. No. 47/ 1974
శ్రీశైలం, కర్నూలు జిల్లా.
12.02.2023, ఆదివారం, మ॥ 2గం॥
శ్రీశైలం సత్రము నందు జరుగు వార్షిక సర్వసభ్య సమావేశమునకు (AGM) హాజరు కాగలరని మనవి.
డా॥ ఎన్.వేణుగోపాల్
సెక్రటరీ,
ABBKN సత్రం
తేది :14.01.2023
శ్రీశైలం

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జనవరి 2023

సాంప్రదాయాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర - పత్తికొండ : సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య లు అన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు హాజరై ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినాన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు గ్రామీణ సంస్కృతి,సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించారని వారు అభినందించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ విజేత లక్ష్మి నికిత, ద్వితీయ విజేత సునీత, తృతీయ విజేతగా మేఘనలు నిలిచారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, మండల కార్యదర్శి నజీర్, ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి రవి, సిపిఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, పత్తికొండ, తుగ్గలి మండల కార్యదర్శులు డి రాజా సాహెబ్, సుల్తాన్, పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఎస్ టి యు నాయకులు సత్యనారాయణ,సుంకన్న, కుంపటి నారాయణ, ప్రజా సంఘాల నాయకులు గురుదాస్, సురేంద్ర కుమార్, తిమ్మయ్య, కృష్ణయ్య, కారన్న, పెద్ద ఈరన్న, నెట్టి కంటయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

అధికారుల దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం లో వైఫల్యం చెందుతున్న ఆర్డబ్ల్యూఎస్ సాంబయ్య పంచాయతీ రాజ్ శంకర్ దిషిబొమ్మలను

గ్రామంలో సీపీఐ అధ్వర్యంలో భోగి మంటలను ఏర్పాటు చేసి ఏఈ,డిఈ, ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి చిన్నన్న సీపీఐ నాయకులు తిమ్మగురుడు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యన్న, మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ప్రజలు తాగడానికి పోటి కోసం ఇబ్బందులు పడుతున్నారని,ట్యాంక్ నుండి రెండ రోజులకు ఒకసారి 12:00 గంటలకు వదలడం ప్రజలు పనులు కు మధ్యాన్నం వెల్లిన తర్వాత నీళ్ళు వదలటం వలన ఇంటి దగ్గర ఉన్నీ వృద్దులు స్కూల్ విద్యార్థులు నీళ్ళు పట్టావలసి వస్తుంది. ఓవర్ హెడ్ ట్యాంక్ నిధులు మంజూరు అయిన ఊరి మధ్యలో నివాస స్థలాల మధ్యన నిర్మాణ పనులు చేపట్టినందున ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పిటికైనా వేరే ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లికార్జన్ గౌడ్, గోరంట్ల నాగరాజ్ ,లక్ష్మన్న ,మహాత్మ ,హుసేని,పెద్ద లక్ష్మన్న ,మల్లికార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : రాష్ట్రోపాధ్యాయ సంఘం యమ్మిగనూరు తాలూకా శాఖ పక్షాన ఈరోజు స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాల యందు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు ముఖ్య అతిథిగా హాజరై ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల గురించి రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని ఈ విధంగా ఎస్టీయు ఎమ్మిగనూరు తాలూకా శాఖ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా వుందని, మారుతున్న ఈ నవీన యుగంలో అంతరించి పోతున్న సంప్రదాయాలను నేటి యువతకు తెలియజేసేందుకు ఇలాంటి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయి అని అన్నారు. పోటీల అనంతరం మొదటి స్థానంలో వచ్చిన అనిత కు స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటప్ప సార్ మొదటి బహుమతి ని అందజేశారు. అదేవిధంగా ద్వితీయ తృతీయ బహుమతులు వచ్చిన కృష్ణవేణి,నవనీత కు ద్వితీయ తృతీయ బహుమతులను ఎస్టీయు నాయకులు ప్రసన్న రాజు, బసవరాజు అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులను ఎస్టీయు నాయకులు అందజేశారు. ఎస్టియు నాయకులు వెంకటేశ్వర్లు ,తిమ్మన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, ఎల్లప్ప ,నాగభూషణం, శేఖరు, చంద్రశేఖర్ ,వెంకట రాముడు , పాల్గొన్నారు.

విశాలాంధ్ర డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : నగరంలోని సుశీల నేత్రాలయంలో విశాలాంధ్ర 2023వ సంవత్సరం డైరీని డాక్టర్ పి.సుధాకర్ రావు, డాక్టర్ పి నేహా సుధాకర్, డాక్టర్ పి.రాఘవ ప్రీతమ్ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సుధాకర్ రావు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉంటూ ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి వెలుగులోకి తీసుకొస్తుంది అన్నారు. పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న ఏకైక పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. దినదినాభివృద్ధి చెందుతూ ఎన్నో వ్యాసాలు రచించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు దస్తగిరి పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : మండలంలోని పెద్ద తుంబలం గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకుడు సైకిల్ బంగారప్ప(50) అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరిచారు. సైకిల్ బంగారప్ప వైసీపీ పార్టీ అధికారం కోసం చేసిన కృషిని ఎమ్మెల్యే గుర్తుచేసి కొనియాడారు. సైకిల్ బంగారప్ప లేని లోటు వైసీపీకి తీరని లోటన్నారు. వైసిపి మండల నాయకుడు బసవరాజు, సర్పంచ్ ఉచ్చప్ప, బల్లెకల్లు గ్రామ సర్పంచ్ లోకేష్,గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు గ్రేడింగ్ పోటీలు

విశాలాంధ్ర- కర్నూల్ లీగల్ : శుక్రవారం ఉదయం పెద్ద మార్కెట్ లక్ష్మీ కళ్యాణం మండపం లో తైకొండు బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి.వాసురెడ్డి (సర్జికల్ ఆంకాలజీ) పాల్గొని క్రీడాకారులకు బెల్ట్ అందజేసి కట్టారు. బెల్ట్ గ్రేడింగ్ లో బెల్ట్ లు సాధించిన క్రీడాకారులు రియాన్, దిలీప్, నవాజ్, దియాన్ ఖాన్, గాయత్రి, రిజ్వాన్, అయాన్ ఖాన్, విశ్వాస్, డాక్టర్ పి వాసు రెడ్డి మాట్లాడుతూ టైక్వాండో ప్రాచీనమైన క్రీడా చిన్నతనం నుండి ఆత్మరక్షణ కలిగిన క్రీడల్లో టైక్వాండో ఒక క్రీడా అని,ఈ క్రీడ వలన మానసికంగా దృఢంగా మంచి క్రీడాకారులు తయారవుతారని మన జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పథకాలు సాధించాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తైకొండా శిక్షకులు.టి వెంకటేశ్వర్లు, బాస్కెట్ల వీరేష్ రావు, జి. ఉరిమిలా, పి.పూజ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలుగు తమ్ముళ్ల వర్గపోరు !

వేర్వేరుగా జీవో ప్రతులు దహనం

అధినేత ఆదేశాలు బేఖాతర్

విశాలాంధ్ర - నందవరం : మండల టీడీపీలో వర్గ పోరు నడుస్తోందని గ్రామ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం శనివారం జరిగిన మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేయాలని టీడీపీ పిలుపునిచ్చింది. అయితే నందవరం మేజర్ పంచాయతీలో తెలుగు తమ్ముళ్లు వేర్వేరుగా నిరసన చేపట్టడంతో ప్రజలు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయ్ మాధవరావు వర్గం ఇంటి ప్రాంగణం ముందు రోడ్డుపై ప్రతులను దగ్ధం చేశారు. అలాగే నాగరాజు గౌడ్ అనుచరులు బస్టాండ్ ప్రాంగణంలో చేపట్టారు. ఇలా వేరువేరుగా కార్యక్రమాలు చేయడంతో తెలుగుదేశం పార్టీ లో ఇప్పటికి కూడా రెండు వర్గాలు ఉన్నాయా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ఎక్కడ కూడా వర్గ విభేదాలు లేకుండా అందరూ సమానంగా ఉండాలని అందరూ కలిసికట్టుగా కార్యక్రమాలు చేసుకోవాలని చెబుతుంటే ఎందుకు భిన్నంగా ఇక్కడ నాయకులు వ్యవహరిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఇలా వర్గపోరు వల్లే తెలుగుదేశం పార్టీ ఓటమిపాలైందని జగమెరిగిన సత్యం. దీన్ని అదునుగా చేసుకొని వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో

ఎవరికి న్యాయం జరగదని వారు మిమ్మల్ని వాడుకుంటున్నారు తప్పా మీకు ఎలాంటి ఉపయోగం లేదు అని టిడిపి కార్యకర్తలకుసూచిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా జిల్లా అధ్యక్షుడు స్పందించి వర్గ విభేదాలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం రాత్రి నుండి సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజాము నుండే మహిళలు వారి ఇండ్ల ముందు రంగు

రంగుల ముగ్గులను వేసి ఆ ముగ్గులపై గొబ్బెమ్మలను పెట్టి అలంకరించారు. ఉదయాన్నే పెద్దలు మరియు పిల్లలు కొత్త దుస్తులను ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామునే గ్రామాల్లో భోగిమంటలు వేసి పిల్లలు పెద్దలు కేరింతలు కొడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామాల్లో కొత్త అల్లుళ్ళు మరియు బంధువులతో ఇల్లలో సందడి నెలకొంది. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళ్తే ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ ప్రభుత్వం చీకటి జీఓ నెం.1ను ఇటీవల తీసుకొచ్చింది,అది రద్దు చేయకపోతే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజుల దగ్గర పడ్డాయని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా భోగి మంటల్లో జీవో ప్రతులను దహనం చేశారు. ఇందులో భాగంగా ఉ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట భోగి మంటల్లో చీకటి జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ నిరసనలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవుల శేఖర్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, రైతు కూలి సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, సుంకన్న, డీటీఫ్ నాయకులు రత్నం ఏసేపు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం జీఓ నెం.1ను తీసుకొచ్చి ప్రశ్నించే గొంతుకలను నొక్కేందుకే ఈ జీఓ ను తీసుకొచ్చారని,ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు, రైతులు,వ్యవసాయ కూలీలు,ప్రజా సంఘాలు, విద్యార్థి,యువజన,కార్మిక సంఘాల నాయకులు రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎక్కడా ప్రజలు చైతన్యం

వరుస్తారోనని బెదిరి ఈ చీకటి జీఓ ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మేధావులు, ప్రజాసంఘాల బాధ్యులు అందరూ ఏకమై, వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. వామపక్ష పార్టీల నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, మునిస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఎస్డీపిఐ నాయకులు బాషా, హెటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రెహమాన్,ఆటో యూనియన్ నాయకులు రాము,ప్రజానాట్యమండలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ శనివారం బహిరంగ సభ ర్యాలీలు రోడ్ షోలు నిర్వహించకూడదని ప్రశ్నించే గొంతును నొక్కడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ టచ్ తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జీవో ప్రతులను దహనంచేశారు. సిపిఐ పట్టణ నాయకులు చిన్న మధు ఏఎస్ఎఫ్ నాయకులు అడవి రాముడు మద్దిలేటి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : నియోజకవర్గ సిపిఐ కార్యాలయం ఎదుట శనివారం సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడు, సిపిఎం నాయకులు రాముడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజు, భాస్కర్ యాదవ్ వామపక్ష పార్టీ ప్రజాసంఘాల నాయకులు సత్తన్న, ప్రసాద్,రాజేష్, విజయేంద్ర, అబ్దుల్లా,సమీవుల్లా, బాలరాజు,బజారి, రామంజి,కాజా వీరేష్,మల్లికార్జున గౌడ్,సుంకన్న, నరసింహులు, తదితరులు జీవో ప్రతులను దహనంచేశారు.

ఆదోని రూరల్ : ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు జారీచేసిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తెల్లవారుజామున అఖిలపక్ష పార్టీ నాయకుల సమక్షంలో సంక్రాంతి భోగి మంటలలో జీవో నెంబర్ కాపీలను దహనం చేయడం జరిగింది.

అఖిలపక్ష పార్టీ నాయకులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు టి.విరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి యస్.సుదర్శన్,సిపిఎం పార్టీ నాయకులు ఈరన్న, లక్ష్మన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మల్లికార్జున,మనేమ్మ,టిడిపి నాయకులు మల్లికార్జున, జగదీష్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చెన్నకేశవులు, ఏఐటియుసి నాయకులు వెంకన్న, ప్రకాష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు షాబీర్ భాష, పిడిఎస్యు నాయకులు నాగరాజు, అఖండ, నాయకులు విజయ్ కుమార్, బిమేస్, రమేష్, సిపిఎం పార్టీ నాయకులు పి ఎస్ గోపాల్, లింగన్న, తిమ్మప్ప. మరియు అఖిలపక్ష పార్టీల విద్యార్థి యువజన సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీవో1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-హొళగుంద : మండల కేంద్రమైన టీడీపి ఆఫీస్ ఆవరణంలో శనివారం జీవో నెంబర్ ఒకటి పత్రాలు భోగి మంటలను టిడిపి మండల కన్వీనర్ వీరును గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ జీవోలు అన్ని కూడా రాబోయే రోజుల్లో పార్లమెంటుకు న్యాయ వ్యవస్థకు మధ్య ఘర్షణ సృష్టించడానికి వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏరకంగా ఉన్నాయో ఒక్కసారి వైసీపీ నాయకులు చూడాలి అని అన్నారు. అరాచక శక్తులు న్యాయ వ్యవస్థ పైన దాడికి ప్రయత్నిస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఏర్రిస్వామి, మర్రిస్వామి, తుబలం, గాదిలింగ ,సురేష్ ,అయ్యప్ప, సింధూవాళ్ళం, మల్లి, టిడిపి యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజ్ ,మల్లికార్జున,సహాయ కార్యదర్శి సురేష్ ,శెట్టి ,పాల్గొన్నారు.

వెల్దుర్తి : టిడిపి కార్యాలయం ఆవరణలో శనివారం రాష్ట్ర ప్రజలందరికీ టిడిపి మండల అధ్యక్షులు బలరాం గౌడ్ అద్వారంలో భోగి శుభాకాంక్షలు తెలుపుతూ జీవ రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని టిడిపి నేతలు చేస్తూ భోగిమంటల్లో జీవో నెంబర్ వన్ కాల్చివేశారు ఈ కార్యక్రమంలో చిన్న గోపాల్ గౌడ్ మెకానిక్ నారాయణ వీరభద్రుడు సుధాకర్ గౌడ్ బజారు తదితరులు పాల్గొన్నారు

దేవనకొండ : స్థానిక టీడీపీ కార్యాలయం ముందు జీఓ నెంబర్ 1పత్రులను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ మాట్లాడుతూ తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెచ్చినటువంటి చీకటి జీవో నం 1ను వెంటనే ఉపసంహరించుకోవాలని

డిమాండ్ చేస్తూ భోగిమంటల్లో జీవో నెం 1 పత్రాలను దహనం చేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను కూడా దహనం చేశారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బడిగింజల.రంగన్న, ఉచ్చిరప్ప, మలకన్న మాజీ ఎంపిటిసిలు రామారావు నాయుడు, వీరేష్, ఎంపీటీసీ తిమ్మప్ప, సర్పంచులు భాస్కర్, నాగరాజ్ గౌడ్, మల్లయ్య, బండ్లయ్య, మస్తాన్, రాజా సాహెబ్, రాజగోపాల్ గౌడ్, నాగేశ్వరరావు, చాంద్ బాషా, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : భోగి పండగ సందర్భంగా కర్నూలు పట్టణంలోని గౌరు దంపతుల స్వగృహం మాధవి నగర్ నందు, జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా జారీ చేసిన జీ.ఓ. నెంబర్-1 పత్రాలు భోగి మంటల్లో వేసి దహనం చేసి నిరసన వ్యక్తం చేసిన పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ,టీడీపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి వారు మాట్లాడుతూ రాత్రికి రాత్రి జీవో నెంబర్ తయారుచేసి జీవోలు పంపడం సరైనది కాదన్నారు. ఇలాంటి జీవోలు తీసుకొని వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ఈ రాష్ట్రంలో ఎంతోమంది పేద మధ్యతరగతి కుటుంబాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని అలాంటి కుటుంబాల కోసం ప్రతిపక్షాలు అనేక పోరాటాలు చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక మాట మాట్లాడడం సరైన కాదన్నారు ప్రతిపక్షంలో చేస్తున్నటువంటి పోరాటాలు పేదలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. అన్నారు మీరు భయభ్రాంతులకు గురి చేసేంత మాత్రం ఎవరు భయపడే పరిస్థితిలో లేదన్నారు. మీకీ జీవో ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైకాపా చేస్తున్నటువంటి అరాచకాలు ప్రజల్లో ప్రతిపక్షాలు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తమ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్,రాష్ట్ర బిసి సెల్ నాయకులు కాసాని మహేష్ గౌడ్, బివియన్ రాజు యాదవ్,ధనుంజయ,వార్డ్ ఇంచార్జి లు యస్ కే శ్రీనివాసరావు, బిసన్న,జయన్న,పవన్ కుమార్,గోపి కృష్ణ, వెంకట స్వామి,ఖాజా మియ్యా, సుబ్బు, మల్లి,నాగరాజు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసేపత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర- పత్తికొండ : నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నలను పొందుతున్న ఏకైక తెలుగు జాతీయ దినపత్రిక విశాలాంధ్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో 2023 నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ 70 వసంతాలు చరిత్ర కలిగిన ఏకైక పత్రిక విశాలాంధ్ర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, విశాలాంధ్ర రిపోర్టర్ ఎం.నాగరాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, నాయకులు రాజప్ప, ఏంగిల్స్, కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2023 సంవత్సరం నూతన క్యాలెండర్ను విశాలాంధ్ర దేవనకొండ రూరల్ విలేఖరి శేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ భూపాలుడు, సీపీఐ మండలకార్యదర్శి.నరసరావు లు శనివారం ఆవిష్కరించారు. రైతు సంఘం మండల సీనియర్ నాయకులు కందప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శులు నెట్టికల్ ,రాజశేఖర్ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్, మధు యువజన సంఘం నాయకులు రామాంజనేయులు, వీరాంజి, రాము, వీరస్వామి . పాల్గొన్నారు.

నిలిపేసిన రెళ్లను పునః ప్రారంభించాలి

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : ఆదోని మీదుగా ప్రయాణించే రైలు మార్గాలను కరోనా సమయంలో నిలిపేశరని, ప్రభుత్వం తక్షణమే పునః ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు నీలకంతప్ప డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణ ప్రజల కోసం దూర ప్రయాణాలు కొనసాగించేందుకు కొన్ని రైళ్లకు అంతరాయం ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని వారి కోసం నిలిపేసిన రైళ్లను ప్రారంభించాలని కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని కి పనుల నిమిత్తమై వెళ్లే వారికి రైలు మార్గంలో వెళ్లేందుకు సరైన రైలు లేకపోవడంతో ఆదోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బస్సు మార్గం చాలా దూరం అవడంతో ఇబ్బం దులు పడుతు న్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతి రావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెటీ వీరేష్, సహాయ కార్యదర్శులు నిసర్ అహ్మద్, మద్దిలేటి, రాము, పాల్గొన్నారు